

# రేపటి ఆశ

**చెన్నూరి నాగరాజు**

**సిం**హాచెలం రిక్షా తొక్కుతాడు. రిక్షా సింహాచెలం సొంతం కాదు

రోజుకి మూడ్రూపాయలు అద్దె

సింహాచెలం రిక్షా లాగడం మొదలు పెట్టిన లగాయితూ ఏనాడూ అద్దె పోగా మూడ్రూపాయలు సంపాదించలేదు సింహాచెలానికి ఇద్దరు పిల్లలు పెద్ద పెద్ద మారాజులు తమ ఆస్తుల్నీ, అధికారాల్నీ తమ పిల్లలకి వారసత్వంగా ఇచ్చినట్లు రిక్షాలాగడం తన పిల్లలకి వారసత్వం కాకూడదనుకున్నాడు

రోజూ ప్రొద్దునే ఆఫీసరుగారి పిల్లల్ని కాన్వెంటుస్కూల్ దగ్గర దించి మళ్లీ సాయంత్రం ఇంటికి తీసుకవస్తాడు వాళ్లు మోయలేని పుస్తకాలు, క్యారియర్లూ కూడా రిక్షాలోనే వుంటాయి అదే దూరం మామూలు కిరాయి రెండ్రూపాయలకి తక్కువ కట్టరెవరూ ముగ్గురు పిల్లల్ని ఆదివారాలు నాలుగూ పోగా ఇరవై ఆర్రోజులు ఉదయం తీసుకెళ్లి సాయంత్రం తీసుకువచ్చినందుకు గానూ కేవలం ఇరవై ఒక్క రూపాయలు ఇరవై ఒక్క రూపాయలు చాలా తక్కువనీ, అన్యాయమనీఎవరైనాఒప్పుకుంటారు ఆఫీసరు గారూ, వారి భార్యా తప్ప ఉదయం గంజి నీళ్లుతాగి పిల్లల్ని బడిదగ్గర దింపేసరికీ కడుపులో పేగులు గోల చేస్తుంటాయి సాయంత్రం ఇంటికి తీసుకవచ్చేసరికీ సింహాచెలం ప్రాణాలు ఎండిపోయినట్లుంటాయి ఇంటికెళ్లగానే పిల్లల కంప్లయింటు రిక్షా నెమ్మదిగా తొక్కుతాడనీ, తమకన్నా వెనక బయల్దేరిన రిక్షాలు తమని దాటి వెళ్తున్నాయని

"ఇలా చేస్తే వచ్చే నెలనుంచీ మాన్పిం చేస్తాను" ఆఫీసరు భార్య కేకలు—

సింహాచెలం వయస్సు ఇరవై ఏడేళ్లంటే ఎవరూ నమ్మరు సింహాచెలం పుట్టిన మరు నాడే దేశానికి స్వాతంత్రం వచ్చింది సింహాచెలం పెళ్లాం సెంద్రి పాతికేళ్ల పడుచులా వుండదు సింహాచెలం యాభై ఏళ్లవాడిలా సెంద్రి నలభై ఏళ్లదానిలా పిల్లలు పొరెక్స్ బేబీల్లాకాక బక్కగా పేరు తెలియని జబ్బుల్తో బాధపడుతూ వుంటారు వాళ్లని ఏడాది క్రితం కాన్సిర్ బళ్లో చేర్పించాడు. మూడేళ్ల నుండీ రిక్షాలాగుచున్నాడు ఎప్పుడో జబ్బు చేసినప్పుడు తప్ప మొత్తం పదివందల ఎనభై రోజుల్లో రిక్షా యజమానికి మూడు వేల రూపాయలకి పైగా అద్దెకట్టాడు. ఆ డబ్బుతో ఎన్ని రిక్షాలు కొనుక్కోవచ్చో సింహాచెలం ఊహించలేదెప్పుడూ సింహాచెలం లాంటి రిక్షా తొక్కేవాళ్లకి ఎవరూ వాయిదాలపై రిక్షాలివ్వరు ఎవరూ హామీలు ఇవ్వరు కనుక బ్యాంకులు అప్పులు ఇవ్వవు వాళ్ల బ్రతుకులన్నీ కూలీ డబ్బులతో గడపవలసిందే! రిక్షాల యజమానులు మాత్రం ఆ లాభాలతో కార్లూ, ఇళ్లూ కొనుక్కుంటారు

సింహాచెలం టంకురోడ్డుదగ్గర ఓ టీ పాకలో కూర్చున్నాడు చలిగావుంది, సమయమయినా సూర్యుడింకా డ్యూటీలోకి రాలేదు అప్పుడప్పుడో చినుకు భూమిమీద పడుతోంది వర్షం వచ్చేలా వుందనుకున్నాడు సేటుకి నిన్నటి రిక్షా అద్దెఇవ్వలేదు నిన్న మొత్తం రెండ్రూపాయలు కూడా రాలేదు ఓ రూపాయి నూకలు, పావలా కారం ఇంటికి కొనుక్కెళ్లాడు ఈవేళ కూడా అద్దె ఇవ్వకపోతే రేపు రిక్షా ఇవ్వనన్నాడు వర్షం పెద్దదయేలా వుంది ఓబులేసు రిక్షా ఆపి పాకలోకి వచ్చాడు 'ఎంకటేసూ సింగల్ చాయ్ అర్జంటు' అన్నాడు బయటినుండే— 'ఓర్నీ సింహాచలమా ఇయ్యాల ఈడ కాపేసినవేంనీ అడ్డ రమేష్ టాకీసు దగ్గరకదా' అన్నాడు స్టూల్‌మీద కూర్చుని సింహాచెలం మాట్లాడలేదు రమేశ్ టాకిస్ దగ్గరకన్నా, ట్రంకు రోడ్డునుంచయితే కిరాయి ఎక్కువ దొరకుతుంది కాలేజీకీ, కలెక్టరాఫీసుకీ, ఆడపిల్లల కాలేజీకి అక్కణ్నుంచే ఎక్కువ గిరాకీ వుంటుంది లోపల్నుంచి ఎంకటేసు టీ తెచ్చి ఇద్దర్నీ చూస్తూ 'ఎవరు టీ చెప్పింది' అన్నాడు పది పైసలు జేబులోంచి తీస్తూ "నేనే ఇటియ్యి" ఓబులేసు అన్నాడు టీ తాగితే బావుండు ననుకున్నాడు సింహాచెలం. జేబు తడుముకున్నాడు నిన్నటి చిల్లర చేతికి తగిలింది వెంటనే సేటుకి కట్టవలసిన అద్దె గుర్తుకువచ్చింది "నువ్వు చాయ్ తాగినవా" ఓబులేసు మాటలకి జవాబివ్వలేదు 'బేరంలేదా' అన్నాడు తల అడ్డంగా ఊపాడు ఎమ్టీగ్లాసు తెప్పించి సగం టీ ఇచ్చాడు ఓబులేసు. 'ఎనిమిది కొట్టింది' ఓబులేసు బయటికి

# రేపటి ఆశ

పడిపోదు, సన్నని జల్లు మొదలయింది.

'శనివారం వాన మొదలయింది. మూడ్రోజులయినా ముసురిట్టాగా వుంటుందట' సన్నగా గొణిగాడు రేపటేసు ఆఫీసరుగారి పిల్లల్ని బళ్లో దింపాలి అనుకున్నాడు. రాత్రి తాగి వదిలినచుట్టని మళ్లీ వెలిగించుకుంటూ. నాలుగయిదు అగ్గిపుల్లలు గీసినా చుట్ట అంటలేదు. విసిరి బయటికి పడేశాడు సింహాచలం

స్కూల్ కెళ్లకుండా ఉండొచ్చన్న పిల్లల ఆశ రిక్షా చూడగానే అంతరించింది "అయిదు రూపాయలియ్యండమ్మగారు నెలలో తగ్గియ్యండి' ఇస్తుందన్న నమ్మకం ఏమంత లేకపోయినా ఏమూలో ఆశాకిరణం. "మాటి మాటికీ ఐదూ, పదీ అంటే ఎక్కణ్ణుంచి వస్తాయి నెల కాకముందే డబ్బంతా ముందే అడిగితే ఎలా, మాకు మాత్రం ఫస్టు రాందే జీతాలు ఎలావస్తాయి ఇదివరకే రెండుసార్లు ఆరున్నర తీసికెళ్లావు మా ఇబ్బందులు మాకుంటాయ్'' అంది ఇవ్వను అన్నట్లుగా.

నిట్టూర్చి పిల్లల్ని తీసికెళ్లాడు

'జాగ్రత్తగా తీసికెళ్లు' అంది రోజా లాగే గుమ్మంలో నిల్చుని

'సిత్తం. నాకు అమత్తరం తెల్దండి!' అన్నాడు అణుకువుగా, ఈ వానలో ఈవేళ బేరాలు వచ్చేనమ్మకంలేదు అనుకున్నాడు. పిల్లల్నిదింపి వెనక్కి మళ్లాడు. తన పిల్లలు కూడా ఈపాటికి బడికి వెళ్లి ఉంటారనుకున్నాడు సింహాచలానికి రెండు నెలల్క్రితం జరిగిన విషయం గుర్తొచ్చింది

"చాచానెహ్రూ పుట్టినరోజు పండగ పిల్లల పండగ' అని పంతులు చెప్పి పిల్లలకి మిఠాయి కొని పావలా కూడా తీసుకున్నాడు ఆరోజు ప్రత్యేకంగా ఉతికిన బట్టలు కట్టుకొని బడికెళ్లారు పిల్లలు. అంతా నెహ్రూ పార్కులో నెహ్రూ విగ్రహం దగ్గర నిల్చుంటారని తెలిసి సవారీకోసం చూడకుండా ఆ పార్కుకి అక్కడికి వెళ్లాడు ముందు వరుసలో మల్లెపూలాంటి బట్టలు తొడుక్కున్న పిల్లలతోపాటూ, ఆఫీసరుగారి పిల్లలు కూడా ఉన్నారు. సింహాచలం కళ్లు చుట్టూ వెతికాయి. గేటు దగ్గర పంతులు పిల్లలతో నిల్చున్నాడు ముందుకి రావద్దని పోలీసులు బెదిరిస్తున్నారు ఇదేనా పిల్లల పండగ అనుకున్నాడు తన పిల్లల్ని ఎలాగైనా గవర్నమెంటాఫీసులో గుమాస్తాలని చెయ్యాలనుకున్నాడు కనీసం చప్రాసు పనయినా దొరికేలా శ్రమించాలనుకున్నాడు. సెంద్రికి ఎంతో కాలంగా ఇష్టమయిన ఎర్రపూల తెల్లచీర కొనిపెట్టాలనుకున్నాడు "అమ్మ" అన్నాడు ఒక్కసారిగా జీపురిక్షా చక్రం మీదుగా పోయింది రిక్షా వెల్లికిలా పడింది కొద్దిగా దెబ్బలు తగిలాయి సింహాచలానికి చక్రం ఒకటి ఎందుకూ పనికిరాకుండా పోయింది ఓ పోలీసొచ్చి 'లైసెన్సుందా' అడిగాడు 'వుంది', రాంగ్ సైడ్‌లో వెళ్తున్నావ్ బుద్ధిలేదు'

'నేను రాంగ్ సైడ్‌లో పోవడంలేదు రిక్షా పడి ఈవైపుకి మళ్లింది'

'వెధవకి పొగరెక్కువయింది,' తప్పు చేసింది చాలక ఎదురు మాట్లాడతావా?' లాఠీ లేచింది



యింజక్షన్లతో కాళ్ల నెప్పులు తగ్గాయి కాని, జబ్బలు వాచిపోతున్నాయి! డాక్టర్!!

'అమ్మా' 'వెళ్లు మర్యాదగా ఈసారి ట్రాఫిక్ రూల్స్‌చూసి సరిగ్గా నడుపు'

దారిలో వస్తున్న ఓ రిక్షావాడు ఆగి సింహాచలాన్ని పరామర్శించాడు.

* * *

"పొరపాటయింది సేటూ నీ కాళ్లకాడ బతికేవోణ్ణి రోజూ కూలితోపాటూ అర్ద కట్టుకుంటాను' వినయం

"పిల్లోడు నాకు పదిహేను రోజుల్లో యాభై రూపాయలు కట్టవలసిందే'' మొండిగా.

"ఏడ్నుంచి తేను రోజూ మూడ్రూపాయలు దొరకడమే గగనమయింది నీ బాంచను నువ్వుగాక నా కింకెవరున్నారు, రెక్కలకష్టం మీద బతికేవోణ్ణి ఏభై రూపాయలు పదిహేను రోజుల్లో కట్టలేను'' ప్రార్థన.

"ఎలా తెస్తావో నాకనవసరం వారంలో మాటే!'' కఠినంగా.

"గట్టంటే ఎట్టమరి నేను నా బండి గుంజినప్పటినుంచీ మూడేలు కట్టు నీకు, ఆ మాత్రం ఇదిలేకుండా అంత బలవంతం చేస్తే ఎట్టా?'' కొంచెం కోపం, కొంచెం వేడ్కోలు మిళితంగా.

'ఎంతపొగరు! ఇప్పట్నుంచీ నీకు రిక్షా ఇవ్వను వెళ్లు యాభై రూపాయలు ఎలా రాబట్టుకోవాలో నాకు బాగా తెలుసు'!

* * *

యజమాని దగ్గిరికి రిక్షా లాగేవాళ్ల సంఘం నాయకుడిని తీసుకవచ్చాడు సింహాచలం

"ఏదో తప్పు సేసిండు తమలాంటోళ్లు ఒగ్గేసెయ్యాలి మీరు కాదంటే మాకు కూడెక్కణ్ణుంచి వస్తది'' అన్నాడు నాయకుడు.

'అప్పుడైనా అంతా ఎదురుగా అలాగే అంటారు మళ్లీ మా మీదకే యుద్ధానికి వస్తారు వీడికి నీ సిఫారసు కావలసివచ్చిందా' సింహాచలం వంక కోపంగా చూసేడు యజమాని.

కోపం ముంచుకువచ్చింది సింహాచలానికి "ఏందయ్యా మాటి మాటికీ మమ్మల్ని పొడుతున్నట్లు మాట్లాడతవ్? మేమే నిన్ను బతికిస్తున్నం, మేమే లేకుండ వుంటె నీకీ మిద్దె, కారు ఏణ్ణుంచి వచ్చేయి. నాలాంటోళ్లే నిన్ను పోషిస్తున్నారు, నేను మూడేళ్లనుండీ నీకు కట్టిన పైసలతో మూడురిక్షాలు కొనుక్కుందును నాయాళ్లు మెత్తమెత్తగా వుంటే అందరూ నెత్తిమీదికే ఎక్కుతారు"

సింహాచలం గట్టిగా మాట్లాడడంతో నాయకుడు కూడా ఉక్రోషంగా అన్నాడు

"మూడేళ్లనుండీ మీ రిక్షా తొక్కుతున్నాడు ఒక్కసారి చెడిపోయినంత మాత్రాన ఒక్కసారే పైసలు తెమ్మంటే ఏణ్ణుంచి తేవాల ఆడు చెప్పినట్లు రోజుకు అర్ధ జమకట్టుకో అసలు నేయానికి అసలు ఏమీ ఇవ్వక్కర్లేదు, రోజుకయినా ఇస్తున్నందుకు సంతోషించు సేటూ ఇదేచెప్తున్నా "ఓరోజు అర్ధ ఆలస్యమయినా రిక్షా ఇవ్వనని శాసామంతంతో అంటున్నావ్ మాకులేందే నీకట్టా ఐశ్వర్యం, ఈయాల కాకుంటే రేపిస్తాం, అంతేకానీ మా నోళ్లల్లో దుమ్ము కొట్ట చేమాడుకోం'

పిల్లకింత ధైర్యం ఎక్కణ్ణుంచి వచ్చిందా

## ఫ్రెంచి భాష

పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనండి. వివరములకు, అడ్మిషన్ ఫీజుకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.


**Principal,**
**IMPERIAL INSTITUTES(A.P.W.)**
**Doriwalan, DELHI - 110005.**

**దీర రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్తప్రయోగం, అంగంచిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, బక్కనస్యము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడ వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి

డా. దేవర, పోస్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి, బ్రాంచి · 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.




# డాక్టరు సలహాలు

## డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**ఏ. ఎస్– తిరుపతి.**

మా స్నేహితుడు ఒకతనికి 'ఫిట్సు' వచ్చుచున్నవి. వయస్సు 25 సం.లు 4 సం.లుగా వచ్చుచున్నది. ఫిట్సు వచ్చుటకు ముందు శరీరమునందు గుగుర్పాటు కోపము, బలహీనము, దేనియందు ఇష్టములేకుండుటా మొదలైన సంకేతములు కనబడును. వారమునకు ఒకసారి తప్పకుండా వచ్చుచున్నది. 3 నిముషములు మాత్రమే వుండును. నోటి నుండి నురగ రాదు. కాళ్ళు చేతులు కర్రలా అగును. దీనిని 'ఎపిలిప్సి' అని చెప్పారు. ఈ వ్యాధికి సరియైన వైద్యము తెలియ జేయండి.

వైద్యులు చెప్పినది సరి అయినదే అని నిర్ధారణగా తెలుస్తున్నది.

"ఎపిలెప్సీ" అనే రోగం ఉన్నవారు, దీర్ఘకాలం— వైద్యుల పర్యవేక్షణ, సలహా ప్రకారం, "గార్డినాల్" "డైలాన్‌టిన్" మొదలగు మందులు వాడవలసి ఉంటుంది. ఈ మందులు వాడవలసిన విధానం రోగుల శరీర పరిస్థితి, వయస్సు, ఇతర లక్షణాలు మొదలయిన వాటి మీద ఆధారపడి ఉంటుంది.

## రేపటి ఆశ

అని ఆశ్చర్యపోయాడు రిక్షా యజమాని. విస్తుపోయి అయినా బింకంగానే అన్నాడు.

"సరే వెళ్లండి మొదటి సారి కనుక వదిలేస్తున్నాను ఇకముందు ఇలాజరిగితే ఊరుకొనేదిలేదు"

"నువ్వు శానాసాయం చేసినావు" దారిలో అన్నాడు సింహాచెలం కృతజ్ఞత నిండిన స్వరంతో

"నాదేముందిరా కాలంమారింది, ఆళ్ల అన్నట్లు పడివుండే రోజులు పోయినయ్, మన కష్టాలు గట్టెక్కేరోజు ఎంతోదూరం లేదు చదువుకొన్నోళ్లు శానమంది మనవైపే ఉన్నారు మనకి నాయం జరుగుద్ది" అన్నాడు నాయకుడు

సింహాచెలం కళ్లల్లో భవిష్యత్తు రంగుల్లో కనిపించింది.

తన పిల్లలకి ఉద్యోగాలు దొరుకుతాయి, తాను కష్టపడి పెండ్రిసీ, పిల్లలనీ పోషించగలడు, అందరూ సుఖంగా బ్రతుకుతారు.

ఆ రోజు వస్తుందన్న నమ్మకం దృఢంగా కలిగింది సింహాచెలంలో.

**సి. హెచ్. ఎం. కాకినాడ.**

'టి. బి.' వంశపారంపర్యంగా వస్తుందా?

'టి. బి' అనే క్షయ రోగం అంటు రోగమే అయినా, వంశపారంపర్యంగా రావటానికి అవకాశం లేదు. ఎందుకంటే— 'టి. బి' అనేది "ట్యూబర్క్యుల్‌బాసిల్లై" అనే సూక్ష్మక్రిమి— ఒక రోగి నుండి— ఇంకొకరికి కఫం, మొదలగు వాటి ద్వారా సంక్రమిస్తుంది. అలా ఇతరుల శరీరంలో చేరిన తర్వాత కూడా, ఆ వ్యక్తి ఆరోగ్య స్థితి బాగుంటే ఈ క్రిమి సంహరింపబడుతుంది. రోగి, అంతకు ముందే క్షీణించి, కృశించి ఉన్నప్పుడు— ఈ క్రిమి పెరిగి, క్రిములను ఉత్పత్తి చేయటం మొదలు పెడుతుంది. అప్పుడు రోగం రావటం సహజం. పై వాటినిబట్టి ఈ రోగం వంశపారంపర్యంగా రాలేదని తెలుస్తుంది. కాని ఒకే వంశంలోని కొందరు ఈ క్రిములను నిరోధించే శక్తి లేకుండా వుంటారని శాస్త్రజ్ఞుల అంచనా.

**సి. డి.—తెనాలి.**

నా వయస్సు 21 సం. లు. నాకు షార్టు సైట్ (—3.45) ఉన్నది. సంవత్సరము నుండీ కళ్ళజోడు వాడుచున్నాను. "కాంటాక్టు లెన్స్" గురించి పూర్తి వివరములు తెలియజేయకోర్తాను. దీనివలన ఏమైనా ఇబ్బందులున్నాయా?

దృష్టి లోపం ఉన్నవారు ప్రపంచంలో కొన్ని కోట్లమంది ఉన్నారు ఇది ఉన్నందువల్ల కళ్ళజోడు పెట్టుకోవటానికి సిగ్గుపడటం హాస్యాస్పదమే! అంటే నా ఉద్దేశ్యం కాంటాక్టు లెన్స్‌లు వాడకూడదని కాదు. అవి జాగ్రత్తగా ఉపయోగించవలసి ఉంటుంది ఒక్కోసారి కళ్ళు ఎర్రబడటం— నీళ్ళు కారటం వీటివల్ల ఏర్పడవచ్చును.

మామూలు కళ్లజోళ్ళే అన్నిటికన్నా శ్రేయస్కరం

**బి ఆర్. ఆర్– ఒనుకుదిల్లీ.**

మా అబ్బాయికి 10వ సంవత్సరములో జ్వరం వచ్చినది కీళ్లు వాచినవి గవర్నమెంటు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటు చేయించాము 'రొమాంటిక్ హార్ట్ డిసీజ' అన్నారు. ఇప్పుడు 14వ సం ఇంకా తగ్గలేదు ఇది ఎందుకు వస్తుంది? పాటించవలసిన నియమాలు, ట్రీట్‌మెంటు తెలియ చేయండి

రోగంపేరు "రొమాంటిక్ హార్ట్ డిసీజ" కాదు. "రుమాటిక్ హార్ట్ డిసీజ"అనేది సరి అయినపేరు.

కీళ్లవాతం వచ్చినతర్వాత, దాని కారణంగా హృద్రోగాలు సంభవించిన తర్వాత, తిరిగి మామూలు పరిస్థితి మందుల ద్వారా రావటం అసంభవం మందులు వాడటంవల్ల, ఈ రోగం ఇంకా విస్తరించకుండా మాత్రమే కాపాడవచ్చును మన దేశంలో కొన్నిచోట్ల శస్త్ర-చికిత్స ద్వారా హృదయ కవాటములలో ఏర్పడిన మార్పులను సరిదిద్దటం జరుగుతున్నది.

ఈ రోగం ఎందుకు వచ్చేదీ ఇదివరకే చాలాసార్లు తెలియ జేశాను. కీళ్లనెప్పులు వచ్చిన వెనువెంటనే, మంచి వైద్య సహాయం అందజేస్తే చివరికి, శస్త్ర చికిత్స దాకా రావలసిన అవసరముండదు